అన్ని వర్గాల అభివృద్ధికే బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

- మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్
- బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

భూత్పూర్, అక్టోబర్ 15 : రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను సీఎం కేసీఆర్ రూపొందించారని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అన్నారు. ఆదివారం సీఎం కేసీఆర్ ఎజెండాను ప్రకటించడంపై పట్టణ కేంద్రంలోని చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పటాకులు కాల్చి సంబురాలు జరుపుకొన్నారు. అనంతరం స్వీట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, సర్పంచులు, కౌన్సిలర్లు, కోఆప్షన్లు, నాయకులు పాల్గొన్నారు.

కొత్తకోటలో..

కొత్తకోట, అక్టోబర్ 15 : సీఎం కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టోను విడుదల చేయడంతో ఆదివారం కొత్తకోట, పామాపురం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు పటాకులు కాల్చి సంబురాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా జెడ్పీ వైస్‌చైర్మన్ వామన్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతిపక్షాలకు దిమ్మ తిరిగేలా మ్యానిఫెస్టోను సీఎం కేసీఆర్ విడుదల చేశారన్నారు. అలాగే ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సీఎం కేసీఆర్‌చేతుల మీదుగా ప్రగతి భవనంలో బీఫాంను అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలను మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్‌కుమార్, ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి ప్రశాంత్ పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, నాయకుడు కొండారెడ్డి, కౌన్సిలర్లు రాములుయాదవ్, సంధ్య, పద్మా, రామ్మోహన్‌రెడ్డి, ఖాజామైనొద్దీన్, శ్రీనుజీ, జగన్, వెంకటేశ్వర్‌రెడ్డి, పెంటన్నయాదవ్, వెంకటేశ్వర్‌రెడ్డి, వికాస్, కిరణ్, సుభాశ్ పాల్గొన్నారు.

భూత్పూర్‌లో సంబురాలు చేసుకుంటున్న నాయకులు

కొత్తకోటలో సంబురాలు చేసుకుంటున్న నాయకులు

అడ్డాకులలో..

మూసాపేట(అడ్డాకుల), అక్టోబర్ 15 : సీఎం కేసీఆర్ ఆదివారం బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను విడుదల చేయడంపై బీఆర్ఎస్ శ్రేణులు పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. రైతుబంధు పెంపుపై అన్నదాత ఆనందం వ్యక్తం చేస్తూ అడ్డాకుల, మూసాపేట మండలాల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, రైతులు పటాకులు కాల్చి సంతోషం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే ఆలకు బీఫాం ఇవ్వడంపై హర్షం

మూసాపేట, అక్టోబర్ 15 : దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని ప్రకటిస్తూ సీఎం కేసీఆర్ బీఫాం అందజేశారు. అందుకు దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంతోపాటు అడ్డాకుల, మూసాపేట, భూత్పూర్, చిన్నచింతకుంట, కొత్తకోట, మధనాపూర్ మండలాలకు చెందిన పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు జరుపుకొన్నారు. మూడో సారి దేవరకద్ర నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురుతుందని దీమా వ్యక్తం చేశారు.

చిన్నచింతకుంట, కౌకుంట్ల మండలాల్లో..

దేవరకద్ర రూరల్(చిన్నచింతకుంట), అక్టోబర్ 15 : సీఎం కేసీఆర్ ఆదివారం తెలంగాణ భవన్‌లో రాబోయే అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా చిన్నచింతకుంట, కౌకుంట్ల మండలాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఆనందంతో సంబురాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయా మండల కేంద్రాల్లో కార్యకర్తలు పెద్ద ఎత్తున పటాకులు కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు.

అడ్డాకుల బస్టాండ్ ఆవరణలో పటాకులు కాల్చి సంబురాలు చేసుకుంటున్న ఎంపీపీ, బీఆర్ఎస్ శ్రేణులు

చింతకుంటలో సంబురాలు జరుపుకొంటున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

బాధితుడికి ఎమ్మెల్యే ఆల పరామర్శ

బాధితుడిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ఆల

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), అక్టోబర్ 15 : కౌకుంట్ల మండలం అప్పంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు లక్ష్మీకాంతరెడ్డి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలిసిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆదివారం దవాఖానకు వెళ్లి బాధితుని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందజేయాలని వైద్యులకు సూచించారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న సత్తూర్ బస్వరాజ్‌గౌడ్

భూత్పూర్, అక్టోబర్ 15 : మండలంలోని తాటిపర్తి గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్ గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ ఇంట్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన యాకూబ్, ఇమ్రాన్, షేఖ్ అంజద్, ఇస్మాయిల్, ఖాజబీ, శంశియాన్, సఫియా తదితరులు చేరారు. వీరికి చైర్మన్ గులాబీ ఖండువా వేసి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. మా కుటుంబాల్లో 120ఓట్లు ఉన్నాయి. ఇవి అన్నీ కూడా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి వేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటయ్య, ముడా డైరెక్టర్లు చంద్రశేఖర్ గౌడ్, సాయిలు, కోఆప్షన్ సభ్యుడు అజీజ్, మాజీ సర్పంచ్ నారాయణగౌడ్, పట్టణాధ్యక్షుడు సురేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు

భూత్పూర్, అక్టోబర్ 15 : దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారిని మండలకేంద్రంతోపాటు, అమిస్తాపూర్, గోప్లాపూర్, అన్నాసాగర్, మద్దిగట్ల, రావులపల్లి, తాటికొండ గ్రామాల్లో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠాపన చేసి పూజలు నిర్వహించారు. మద్దిగట్ల గ్రామంలో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి దంపతులు, మున్సిపాలిటీలో మున్సిపాలిటీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ పూజలు చేశారు.

కౌకుంట్ల, చిన్న చింతకుంట మండలాల్లో

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), అక్టోబర్ 15 : దేవీ శరన్నవరాత్రులు కౌకుంట్ల, చిన్నచింతకుంట మండలాల్లోని పలు గ్రామాల్లో ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. కౌకుంట్ల, చింతకుంట మండల కేంద్రాలతోపాటు పేరూర్, ముచ్చింతల, పర్దీపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాలలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజలు జరిపించారు. మొదటి రోజు అమ్మవారు బాలత్రిపురసుందరీ దేవి అవతారంలో భక్తుల పూజలందుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాల వితరణ, రాత్రికి భజనలు వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వహకులు తెలిపారు.

బాలత్రిపూర సుందరిదేవిగా..

కొత్తకోట, అక్టోబర్ 15 : దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మొదటి రోజు వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని బాల త్రిపూర సుందరిదేవిగా అలంకరించారు. దత్తకోటిలింగేశ్వరాలయంలో జ్ఞానాంబీకను బాల త్రిపూర సుందరిదేవిగా అలంకరించారు. అంబ భవానీ ఆలయంలో అమ్మవారిని లలితాదేవిగా అలంకరించారు. ఆయా ఆలయాల్లో మహిళలు కుంకుమార్చన నిర్వహించారు. కార్యక్రమంలో చంద్రకాంత్, రాజు, ముంత సురేశ్, శేకరయ్య, సూర చంద్రశేఖర్, మహేశ్వర్, నర్సింహ పాల్గొన్నారు.

దేవరకద్రలో..

దేవరకద్ర, అక్టోబర్ 15 : మండల కేంద్రంలోని పోచమ్మ ఆలయం, అంబేద్కర్ కాలనీ, కన్యకాపరమేశ్వరీ ఆలయంతోపాటు మండలంలోని లక్ష్మీపల్లి, గోపన్‌పల్లి తదితర గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారు భక్తులకు బాలత్రిపుర దేవీగా దర్శనమిచ్చారు.

అడ్డాకుల మండలంలో

మూసాపేట(అడ్డాకుల), అక్టోబర్ 15 : అడ్డాకుల మండలం కందూరు రామలింగేశ్వరస్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఆలయంలో ఉన్న గౌరిమాతకు ప్రత్యేక పూజలు చేశారు.

మూసాపేటలో..

మూసాపేట, అక్టోబర్ 15 : మూసాపేట మండలంలోని పోల్కంపల్లిలోని శారద చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో అమ్మవారిని గౌరిదేవీగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు, అక్టోబర్ 15 : దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం ఆయా ఆలయాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో అమ్మవారు కొలువుదీరారు. ఆత్మకూరుతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో నవరాత్రి వేడుకలను ప్రారంభించారు. మండపాల్లో దుర్గామాత విగ్రహాలను ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. స్థానిక బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయం, నీలకంఠేశ్వర స్వామి ఆలయం, కోట్ల ఆంజనేయస్వామి దేవాలయం, స్పటిక లింగేశ్వరస్వామి దేవాలయం, వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయం, ఆంజనేయస్వామి ఆలయం, పట్టణం సమీపంలోని అష్టలక్ష్మి దేవాలయం, వాల్మీకి నగర్‌లో సుందరంగా తీర్చిదిద్దిన మండపాల్లో అమ్మవారు కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చారు. కోట్ల ఆంజనేయస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్ యువతతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.

మదనాపురంలో..

మదనాపురం, అక్టోబర్ 15 : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆర్యవైశ్యుల కులదైవమైన వాసవి కన్యకాపరమేశ్వరీ అమ్మవారికి, పంచాయతీన రామలింగేశ్వర స్వామి వారికి ఆర్యవైశ్యులు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలోని పెద్దమ్మవారి శాల, చిన్నమ్మవారి శాలలో మొదటిరోజు బాలా త్రిపురసుందరి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శమిచ్చారు. శ్రీనివాస్ శ్రీలత దంపతులు అమ్మవారికి మకర తోరణం చేయించగా, రమేశ్ కుమార్ ప్రసన్నలక్ష్మి దంపతులు అమ్మవారికి నక్షత్ర హారతి సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు గోపిస్వామి మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల విశిష్టతను భక్తులకు వివరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జ్ఞానేశ్వర్, రమేశ్ ప్రసన్నలక్ష్మి దంపతులు, శ్రీనివాస్ శ్రీలత దంపతులు, ఆర్యవైశ్య మండల మహిళా అధ్యక్షురాలు సరళదేవి, పావని, భారతి, సరస్వతీ, శ్రీదేవి పాల్గొన్నారు.

దేవరకద్ర : పోచమ్మ దేవస్థానం వద్ద ఉన్న దుర్గదేవీ

అమరచింతలో..

అమరచింత, అక్టోబర్ 15 : దసరా పండుగ సందర్భంగా తొమ్మిది రోజుల పాటు జరగనున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను వివిధ ఆలయా ల్లో, పలు మండపాలలో భక్తులు ఆదివారం అమ్మవారి విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని బీసీ కాలనీలో, రాజీవ్ గాంధీ చౌరస్తాలో మండపాలను ఏర్పాటు చేసి అమ్మవారికి పూజలు చేశారు.

భూత్పూర్ : అమ్మవారికి పూజలు చేస్తున్న ఎంపీపీ శేఖర్‌రెడ్డి

పూజలు చేస్తున్న మహిళలు